# 9

# స్త్రీ పాత్ర యొక్క సరియైన అవలోకనము

కొన్ని సమాజాలలో స్త్రీల విషయాల చుట్టు ఉద్వేగపు వాతావరణం అల్లుకొని ఉన్నందున, బైబిలు భావనను దృష్టిలో నిలుపుకొనడం కష్టమైయుంది. స్త్రీ "బలహీన ఘటమని" చెప్పబడినా (1 పేతురు 3:7), అంటే పురుషులకున్న పశుప్రాయమైన బలము వారికి లేకపోయినా, పురుషులకంటే వారు ఏ విషయంలోను తీసిపోయినవారు కారు. స్త్రీలను హీనపరచడానికి పేతురు ఈ ప్రతిపాదనను వ్రాయలేదు; అతడు వారి పక్షంగా మాట్లాడాడు. తమ భార్యలపట్ల భర్తలు తిట్టడం, లేక వారిపై భౌతికమైన ఆధిక్యతను ఉపయోగించుకొనకుండ దయగా చూడమని వారిని ప్రోత్సహించాడు.

## వ్యత్యాసాలు

స్త్రీలను "బలహీనమైన" ఘటములుగా చేసింది నాగరికత కాదు. ఆదాము హవ్వలను ఆయన సృజించినప్పుడు దేవుడు తీర్మానించిన దేహ ధర్మ సంబంధమైన వ్యత్యాసమే అదే. స్త్రీ పురుషులకు దేవుడు వ్యత్యాస పాత్రలను సంకల్పించినందున, ఉద్దేశింపబడిన వారి పాత్రలను మార్చడానికి ప్రయత్నించవచ్చు; కాని, స్త్రీ పురుషులలో ఉన్న నిర్మాణపు వ్యత్యాసాలను బట్టి, కొన్ని పాత్రలు ప్రత్యేకించి స్త్రీలకొరకు లేక పురుషుల కొరకు ఏర్పరచబడ్డాయి. దేవుడు స్త్రీ పురుషులను వ్యత్యాసంగా చేశాడు. వారు వ్యత్యాసంగా పని చేయునట్లును వారి వ్యక్తిగతమైన పాత్రలను వారు నిర్వహించునట్లును యిలా ఆయన చేశాడు.

స్థానాలు, వ్యత్యాసాలు అధికులు లేక అధములు అనే వ్యత్యాసాలను గుప్తం చేయవలసిన అవసరం లేదు. తమ ప్రభుత్వ అధికారాలకు లోబరచుకున్న పౌరులు (రోమా 13:1-5; 1 పేతురు 2:13), తమ యజమానులకు లోబడిన బానిసలు (తీతు 2:9), తమ నాయకులకు లోబరుచుకునే సంఘ సభ్యులు (హెబ్రీయులకు 13:17), తమ తలిదండ్రులకు లోబడే పిల్లలు (ఎఫెసీయులకు 6:1) సామర్థ్యంలోను, అధికారంలోను తమ క్రిందనున్నవారిపై అధికులైయుండవచ్చు. మానవ సంబంధాలకు సంబంధించి కొన్ని మార్గాల్లో సమానులుగాను యితర విధానాల్లో వ్యత్యాసంగాను ఉండడం బైబిలు చర్చనీయాంశమైయుంది.

ఆజ్ఞాపింపబడడంకంటె లోబడియుండడమనేది చాలా కష్టం. ఎందుకంటే ఆజ్ఞాపించేవానికంటే లోబడేవానికి నిగ్రహమనేది బహు ఎక్కువగా అవసరమైయుంది. మరొకని యిష్టానికి అప్పగించుకొనడానికి లోబడియుండేవానికి తమ సొంత యిష్టం

మీద యాజమాన్యం అవసరమైయుంది – టేలెంట్ (తలాంతు)లోగాని, వివేకములోగాని, బుద్ధిలోగాని, సామర్థ్యంలోగాని అధికులు కాకపోయినా వారికి లోబడియుండడానికి (ఎంతో నిగ్రహం అవసరం).

## అందరును క్రీస్తునందు ఏకముగా ఉన్నారు

క్రీస్తు శరీరంలోని సభ్యులుగా స్త్రీలు పురుషులకు లోబడవలసిన బాధ్యత లేదని స్థిరపరచగోరేవారు గలతీయులకు 3:28లో తమ ఆశ్రయ దుర్గాన్ని కనుగొంటారు: "ఇందులో యూదుడని గ్రీసు దేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసుక్రీస్తునందు మీరందరు ఏకముగా ఉన్నారు." క్రైస్తవులందరికి ఒకే ఆత్మసంబంధమైన పాత్ర ఉందని కొందరు దీనికి అర్థం చెప్పజూస్తారు.

క్రైస్తవులందరికి అదే ఆత్మసంబంధమైన వరములు లేవు, ఎందుకంటే అందరికిని ఆత్మ వాటిని తన యిష్ట ప్రకారము ప్రతివానికిని పంచి యిస్తున్నాడు (1 కొరింథీయులకు 12:11). "యూదులైనను గ్రీసుదేశస్థులైనను దాసులైనను స్వతంత్రులైనను" అందరు ఒక్క శరీరములోనికి బాప్తిస్మము పొందియున్నట్టు పౌలు తెలిపాడు (1 కొరింథీయులకు 12:13బి). మానవ శరీరాన్ని ఉపయోగించి ఈ భావనను అతడు ఉదహరించాడు. శరీరానికి అనేక అవయవములున్నాయి, ఆ అవయవాలకు అనేక వ్యత్యాసమైన పనులు ఉన్నట్టే, క్రీస్తు శరీరానికి కూడా ఉన్నాయి (1 కొరింథీయులకు 12:15-22). "అందరు అపొస్తలులా? అందరు ప్రవక్తలా? అందరు బోధకులా? అందరు అద్భుతములు చేయువారా?" అని పౌలు అడిగాడు (1 కొరింథీయులకు 12:29). క్రీస్తులో ఏకమై ఉండడమంటే అందరికి ఒకే విధమైన బాధ్యతలు లేక అధికారము ఉందని అర్థం కాదు.

క్రైస్తవులందరు ఏకమైయున్నా, సంఘములో అపొస్తలులు అధికారపు స్థానాన్ని నిలుపుకున్నారు (1 థెస్సలొనీకయులకు 2:6). ఏకమైయుండడమంటే సంఘములో ఉన్న ప్రతి ఒక్కరికి అపొస్తలులకు సమానమైన అధికారముందని అర్థం కాదు. వారిద్దరు ప్రభువునందే ఉన్నా, బానిసమీద యజమానుని అధికారం కొనసాగింది (తీతు 2:9). స్త్రీలు పురుషులు ఒకే విధంగా వారి నాయకులకు లోబడియుండాలి (హెబ్రీయులకు 13:17). భార్యలు తమ భర్తలకు లోబడియుండాలి (ఎఫెసీయులకు 5:24), మరియు స్త్రీలు సంఘ నాయకులకు లోబడియుండవలసిందే (1 తిమోతి 2:11). క్రీస్తునందలి ఏకత్వం అంటే, అందరికి అదే స్థానము అధికారము ఉందని అర్థం కాదు.

పెద్దగా యోగ్యత పొందడానికి తన బానిసకు తన్ను లోబరచుకోవలెనన్న అవసరత ఉన్నట్టయితే, యోగ్యతపొంది పెద్దగా నియమింపబడిన యజమానుడు ఎంతగా అంతరంగ పోరాటాన్ని అనుభవిస్తాడో ఊహించు. ఆలాటి బాంధవ్యాల్లో ప్రాముఖ్యమైనదేమంటే, యజమానుడు యిష్టపూర్వకంగా లోబరుచుకొనడమే. ఆత్మ సంబంధమైన వారి బాంధవ్యాల వెలుపటి పరిస్థితి వేరుగా ఉన్నట్టయితే, యిది యజమానిపట్ల ఎక్కువైన శీలాన్ని కోరుతుంది. కొందరు స్త్రీలు అదే రకమైన పోరాటాన్ని ఎదుర్కొంటారు. ఎందుకంటే వారు ఎవరికి లోబడియుండాలో వారికంటే అధికమైన సామర్థ్యాలు కలిగియున్నారు.

వినయంగా లోబడియుండడంవలన వారు తమ ఘనతను దేవునియెడల వారికున్న గౌరవాన్ని ప్రదర్శించగలరు. క్రైస్తవులందరు, పురుషులేగాని స్త్రీలేగాని, దేవుని ఏర్పాటును అంగీకరించవలసియుంటారు.

స్త్రీలకు నాయకత్వపు పాత్రలను అప్పగించేవారు గమనించవలసిందేమంటే, అధికార స్థానం స్త్రీలకు యివ్వబడితే, ఎవరో ఒకరు వారికి లోబడవలసియుంటుంది. అలా లోబడేది ఎవరు? కేవలం పిల్లలా? అందులో స్త్రీలు చేర్చబడ్డారనుకో పురుషులు మినహాయించబడ్డారా? కొందరు స్త్రీలకు అధికారం యివ్వబడితే, యితర స్త్రీలు యింకను లోబడియుంటారు. ప్రతి ఒక్కరు అధికారంలో ఉండలేరు. ఒక గుంపు కలిసి పని చేయాలంటే, కొందరు అధికారం చేసేవారుగాను కొందరు లోబడేవారుగాను లేకుండ విజయవంతమైన ఈ ఏర్పాటు ఉండదు (హెబ్రీయులకు 13:17). మనమందరము క్రీస్తులో ఏకమైయున్నా, మనకందరికి ఒకే రకమైన పాత్రలుండవు. ఏకమైయుండడమంటే అందరికి ఒకే రకమైన పాత్ర లేక అంతస్థు ఉంటుందనే భావనను పౌలు కొట్టిపారేశాడు (1 కొరింథీయులకు 12:4–31; రోమా 12:6–8; ఎఫెసీయులకు 4:11–13లను చూడు).

గలతీయులకు 3:28లో పౌలు ఏమి చెప్పుతున్నాడు? క్రీస్తులోనికి బాప్తిస్మం పొందినవారందరు దేవుని పిల్లలయ్యారు ఒకే శరీరంలో ప్రవేశించారని మాత్రమే చెప్పాడు. బాప్తిస్మము ఒక వ్యక్తిని యూదుల సంఘంగాను, మరియొకని అన్యుల సంఘంగాను, మరొక సభ్యుని బానిస సంఘంగాను, మరొకని స్వతంత్రుల సంఘంగాను, లేదా ఒక సభ్యుని పురుషుల సంఘంగాను, మరొకరిని స్త్రీ సంఘంగాను చేయదు. బాప్తిస్మం మనలనందరిని – ఏకం – చేస్తుంది – ఒకే శరీరంలోని అందరిని సభ్యులుగా (గలతీయులకు 3:27; రోమా 12:4, 5; కొలొస్సయులకు 3:11).

క్రీస్తులో మన వ్యత్యాసపు గురుతులు నిలిచియుంటాయి: పురుషులు, స్త్రీలు యింకను పురుషులు స్త్రీలే. యజమానులు బానిసలు యింకను యజమానులు బానిసలే; యూదులు అన్యజనులు యింకను యూదులు అన్యజనులే. ఈ వ్యత్యాసాలన్నిటితో మనం నివసింపవలసి వచ్చినా, క్రీస్తునందు దేవుడు ఒకే విధముగా ప్రేమిస్తున్నాడు; తన ప్రేమయందు ఆయన పక్షపాతం చూపడు (రోమా 2:6–11). మంచి తండ్రి/తల్లి కుటుంబంలోని ప్రతి బిడ్డను ఒకేవిధంగా ప్రేమించినా, ప్రతి ఒక్కరికి వేరైన బాధ్యతలను ఎలా అప్పగిస్తారో, ఆలాగే దేవుడు ఆత్మసంబంధమైన తన కుటుంబంలో జరిగిస్తారు. మనమందరం క్రీస్తులో ఏకమైయున్నంత మాత్రాన, మన సామర్థ్యాలు మారిపోయినవని గాని, మన పాత్రలు మారిపోయినవని గాని అర్థం కాదు. క్రీస్తులో ఉండడమంటే మనమందరం దేవుని పిల్లలంగా స్వీకరించబడ్డామని అర్థం, ఏకంగా బంధించబడ్డామని అర్థం, వ్యత్యాసపు స్థాయి మధ్య ఐక్యత ఉందని, దేవునితో అదే బాంధవ్యం కలిగియున్నామని అర్థం.

## లొంగుట

లొంగియుండడంలో తప్పేముంది? లొంగియుండుట యొక్క ప్రాముఖ్యతకు యేసు మనకు ఉదాహరణనిచ్చాడు. తనకున్న ఆధిక్యతలన్నిటిని ప్రక్కన ఉంచి, తండ్రికి లోబడి

యుండునట్లు ప్రభువైన యేసు తన్నుతాను తగ్గించుకున్నాడు (ఫిలిప్పీయులకు 2:7, 8). మనపై అధికారం గలవారిపట్ల క్రీస్తు కనుపరచిన స్వభావాన్నే మనమును కనుపరచాలి (ఫిలిప్పీయులకు 2:5). తన విధేయతనుబట్టి ప్రభువు ఘనతలోనికి ప్రవేశించారు (ఫిలిప్పీయులకు 2:9–11). మనం లోబడియుంటే మనకు ఆలాటిదే లభిస్తుంది.

నాయకత్వపు స్థానాలు యివ్వనందువలన అనేకమంది సామర్థ్యాలు వ్యర్థమైపోతున్నా యని కొందరు ఆక్షేపించారు. స్త్రీల యొక్క తలాంతులు వ్యర్థమైపోయినవంటే, అది నాయకత్వపు స్థానంలో ఉన్నవారి తప్పు అయ్యుంటుంది. తమ పై విచారణ క్రింద ప్రతి సభ్యుని/సభ్యురాలి సామర్థ్యాలు సంబంధిత ప్రాముఖ్యతలను మంచి నాయకులు ఉపయోగపెడతారు. మంచి ఆలోచనలన్నీ పురుషుల యొద్దనుండే వస్తాయనికాదు. సూక్ష్మబుద్ధిగల నాయకులు స్థానిక సంఘంలోని ప్రతి సభ్యుని తలాంతును ఉపయోగంలో పెట్ట జూస్తారు.

నాయకత్వాన్ని చేపట్టి సంఘాన్ని నడిపించడం, పరిశుద్ధులందరు కూడియున్న కూడికకు ఉపదేశించడం అనేవి తప్ప పురుషులకుండే సర్వహక్కులు స్త్రీలకుంటాయి. ఇది సంఘంలోని పురుషుల బాధ్యతయైయుంది. దేవుని చిత్తానికి లోబడుటవలనను, స్థానిక సంఘ నాయకులుగానున్న పురుషులతో సహకరించుటవలనను స్త్రీలు తమ గొప్పతనాన్ని కనుపరచవలసినవారైయున్నారు.

## నాగరికతయా లేక ఆజ్ఞయా?

ఒక ముఖ్యమైన ప్రశ్నకు జవాబు ముందుగనే చెప్పబడింది కాని దాన్ని తిరిగి ఆలోచింపవలసియుంటుంది: “బైబిలులో చిత్రింపబడిన స్త్రీ పాత్ర నాగరికతకు సంబంధించిన పాత్రయా లేక దేవుని నమూనా ప్రకారమైన పాత్రయా?”

భార్య భర్తల బాంధవ్యం (ఎఫెసీయులకు 5:23, 24; కొలొస్సయులకు 3:18) మరియు బైబిల్లో చెప్పబడినట్టు సంఘములో స్త్రీ పాత్రయు దేవునిచే ఏర్పరచబడినవేగాని కేవలం నాగరికతకు సంబంధించిన విషయాలు కావు (1 కొరింథీయులకు 14:34). ఏదెను తోటలో పాపమునకు ఆమె నాయకత్వం వహించినందున పురుషునికి స్త్రీపై ఏలుబడి చేయడానికి యివ్వబడింది (ఆదికాండము 3:16). ఆయన పురుషునిగాను స్త్రీనిగాను సృజించినప్పుడు (1 కొరింథీ యులకు 11:9; 1 తిమోతి 2:13) ఆదాము మోసపరచబడలేదు గాని, హవ్వ మోసపరచబడింది (1 తిమోతి 2:14). దేవుని ఏర్పాటుననుసరించి పురుషులు తమకు శిరస్సుగా గౌరవించి స్త్రీలు పురుషులకు లోబడాలని పౌలు ఉపదేశించాడు. స్త్రీ లోబడియుండడం అనేది ధర్మశాస్త్రం యొక్క ఉపదేశంతోను ప్రభువైన యేసుయొక్క ఆజ్ఞతోను సంబంధం కలిగియుంది (1 కొరింథీయులకు 14:34, 37). దేవుని చిత్తం జరిగించిన బైబిలు కథానాయకులచే ముందుగనే స్థాపింపబడిన విషయముగా పేతురు ఈ విషయాన్ని తెలియజేశాడు (1 పేతురు 3:5, 6).

భార్య భర్తలకు సంబంధించిగాని లేక సంఘంలో స్త్రీ యొక్క పాత్రకు సంబంధించిగాని

నాగరికత మీద ఆధారపడి బైబిలు ఏ తీర్మానాలను చేయలేదు. దేవుని సంకల్పము ఆయన ఏర్పాటుననుసరించి స్త్రీ యొక్క పాత్ర తీర్మానించబడింది, అంతేగాని ఎప్పుడును మారుతూ ఉండే సామాజిక ఆచారాలను అనుసరించి కాదు. ఈ ప్రశ్నకు సంబంధించిన బైబిలు ప్రతిపాదనలన్నియు నేరైన ఆజ్ఞల మీదను, దేవుని సృష్టి సంకల్పమునకు విన్నవించుకొనడం మీదను ఆధారపడి ఉన్నాయి లేదా ఏదెను తోటలో జరిగిన అపరాధమును బట్టి విధింపబడిన శిక్షమీదను ఆధారపడియుంటుంది. దేవుడు దీనిని తన సొంత యిష్టము చొప్పున జరిగించాడు. దేవుని క్రమాన్ని గౌరవించినందున స్త్రీలు దీవెనలను పొందవచ్చు లేదా ఆయన చిత్తానికి అవిధేయులైనందున విపరీతమైన పరిణామాలు పొందవచ్చు. ఇక మిగిలింది వారి యిష్టానికి విడిచిపెట్టబడింది.

ప్రభువైన యేసు బోధను మార్చివేసి నాగరికతకు అప్పీలు చేసేవారు ఆయన శిష్యుల మీద ప్రభువు ఆజ్ఞలకు ప్రతిగా మానవ పారంపర్యాలను రుద్ద చూస్తున్నారు. లోకపు ఆచారాలను అనుసరించడానికి మారుగా ప్రభువైన యేసు తమకు ఆజ్ఞాపించినవాటి నన్నిటిని ఆయన శిష్యులు గైకొన బాధ్యులైయున్నారు (మత్తయి 28:20). "మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి" (రోమా 12:2). భక్తి, నీతి, ఆత్మకు సంబంధించిన విషయాలలో మనం నాగరికతవైపు చూచినట్టయితే, మనం తప్పు దిశకు మళ్లినవారమైయుంటాం. "విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన" యేసువైపు మనం చూడవలసి యుంటుంది (హెబ్రీయులకు 12:2).

ఈలాటి విషయాలకు సంబంధించిన ప్రశ్న "నాగరికత పరంగా అంగీకరింపబడునది ఏది?" అని ఉండకూడదు కాని, "దేవుని చిత్తం ఏది?" అని ఉండాలి. పరిస్థితులను మనం యిలా గణించినప్పుడు, దేవుడు చూచినట్టు మనం చూడగలం యేసుక్రీస్తు యొక్క సేవకురాలిగా స్త్రీని గూర్చి మనకు సరియైన దృక్పథం ఉన్నట్టు మనం ఎరుగ గలం.

## ముగింపు

దేవుని సంకల్పము, ఆయన ఏర్పాట్లన్నీ ఈ జీవిత కాలంలో మనం గ్రహించుట కష్టంగా ఉండవచ్చు, దేవుడు ఎందుకు స్త్రీనిగాను పురుషునిగాను సృజించాడో మనం ఎన్నడూ గ్రహించలేం. ఆయన వారికి ఏర్పరచిన పాత్రలను అలా ఎందుకు ఏర్పరచాడో మనకు అర్థం కాదు. ఆయన ఒక ఆజ్ఞ యిచ్చినప్పుడు దేవుని మనస్సులో ఏముందో తెలిసికోవాలని మనం కోరబడలేదు. మనకు ఎంతవరకంటే, ఆజ్ఞాపించిన దేవునియందు విశ్వాసముంచి హృదయపూర్వకంగా ఆయన ఆజ్ఞకు లోబడడంవరకు మన పని.

దేవుని నమూనాను గౌరవించి ఆయన ఆజ్ఞకు లోబడియుండడమే ముఖ్యం. దేవుడు ఫలాని ఆజ్ఞలను ఎందుకు అనుగ్రహించాడో తెలిసికొనడంపైన మనం తీర్పు తీర్చబడం, ఆయనకు లోబడడంవలన అది పొందుతాం (మత్తయి 16:27; రోమా 2:6; 1 పేతురు 1:17). ఈ విషయంలోను – సమస్త విషయాలలోను – దేవుని చిత్తమునకు

బదులిచ్చేటప్పుడు మనం ప్రభువైన యేసు స్వభావాన్ని కనుపరచవలసినవారమై యున్నాము. "నా యిష్టము కాదు నీ చిత్తమే సిద్ధించును గాక" (మత్తయి 26:39బి; ఫిలిప్పీయులకు 2:5).